# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 22 అక్టోబర్ 2024 తెలంగాణ ప్రాంతీయం




## విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే
- రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సదుపాయాలపై ఆరా
- ఆసుపత్రికి అవసరమైన పరికరాలు అందించేందుకు సిద్ధం
- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ, అక్టోబర్ 21(నినాదం న్యూస్):**
విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు ఉంటాయని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హెచ్చరించారు. కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీ చేసారు. వార్డు వార్డు తిరిగి రోగులతో మాట్లాడి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్లో అవసరమైన పరికరాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. అలాగే గర్భిణుల వివరాలు అడిగి తెలుసుకొని యోగా శిక్షణ గురించి పలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా ఆస్పత్రిలోనే ఎక్కువ డెలివెరి శాతం పెంచాలన్నారు. సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల కొరత ఉందని వెంటనే హెల్త్ కమిషనర్‌తో మాట్లాడి త్వరలోనే డాక్టర్ల కొరత లేకుండా చూస్తానన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 16 మంది డాక్టర్లు ఉండేలాగా తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం శానిటేషన్ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకొని సిబ్బంది తక్కువగా ఉండటంతో నడిగూడెం నుండి శానిటేషన్ సిబ్బందిని డిప్యూటేషన్ మీద కోదాడకు తీసుకొస్తానని చెప్పారు. అలాగే వారికి జీతం పెంచే విధంగా కూడా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మౌలిక సదుపాయాలకు కృషి చేస్తామన్నారు. వంద పడకల ఆసుపత్రి ట్రేడర్ ప్రక్రియ త్వరలోనే



మొదలవుతుందన్నారు. పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. తక్కువ కాలంలోనే రాష్ట్రంలోనే కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి బెస్ట్ ఆసుపత్రిగా కృషి చేయాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, సూపర్డెంట్ డాక్టర్ దశరథ నాయక్, టిపిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, డాక్టర్లు నరసింహ, పద్మావతి, వైష్ణవి సుష్మారెడ్డి మాధురి, హెడ్ నర్స్, స్టాఫ్‌నర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల

# త్యాగాలు మరువలేనివి

- భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)**
పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేని అని, పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. విధి నిర్వహణలో దేశ ప్రజల రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ, శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యమని, పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రజల సంరక్షణ కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణతోపాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీసు వ్యవస్థ చాలా బాగా పని చేస్తుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవల ఒదించడంలో ఎల్లప్పుడు పోలీసు శాఖ ముందు ఉంటుందని అన్నారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత -మిగతా 3లో







## నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి

- రైతుబంధు విడుదల చేయాలి
- సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ

**కోదాడ (అనంతగిరి), అక్టోబర్ 21 (నినాదం న్యూస్):**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, రైతుబంధు, మిగిలిన రైతులకు రుణమాఫీ చేయాలని సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజా పంపిణీ ద్వారా 14 రకాల నిత్యవసర సరుకులను ప్రజలకు ఇవ్వాలన్నారు. రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు బియ్యం, పప్పులు, చింతపండు వంటి నిత్యావసర వస్తువులతో పాటు కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టిన 100 రోజుల్లో ధరలు తగ్గిస్తామంటూ నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు 10 ఏళ్ళు దాటినప్పటికీ కూడా అమలు నోచుకో లేదన్నారు. మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో కూడా కేవలం రేషన్ బియ్యం తప్ప నిత్యావసర సరుకులు ఏ ఒక్కటి కూడా ఇవ్వడం లేదని వారు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం రైతుబంధు ఇవ్వకుండా రైతులను హరిగోశ పెడుతుందన్నారు. రైతు రుణమాఫీ ఏదో కంటి తుడుపు చర్యగా చేశారని గ్రామాలలో చాలామందికి ఇంకా రుణమాఫీ అమలు కాలేదు అన్నారు. అనేకమార్లు అధికారులకు విన్నవించుకున్న వారి సమస్య పరిష్కారం కావడం లేదని వాపోయారు. అనంతరం సమస్యలపై తాసిల్దార్ హిమబిందుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాదె కోటేశ్వరరావు, వీరయ్య, బిక్షమయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, వెంకటయ్య, కబీర్దాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి

ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి, అక్టోబర్ 21 (నినాదం న్యూస్)**
ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట ఒక పెన్నిధిగా దోహదపడుతుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో సోమవారం జరిగిన సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన 31 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, 29 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిరి యాదగిరిరావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ ఎంపీపీ కొందూరు భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, జాల నరసింహారెడ్డి, సిరాజ్ ఖాన్, జంగిటి నరసింహ యాదవ్, హరిలాల్ నాయక్, ఎరుకల వెంకటయ్య గౌడ్, కాయితి జితేందర్ రెడ్డి, డి శ్రీనివాస్ యాదవ్, దాసరి రాజు,అంబేకార్ అశోక్,మాస భాస్కర్, ఉప్పు శ్రీశైలం, గౌని జంగయ్య, అనంతుల వెంకటేష్, తాసిల్దార్ రమాకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యమ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపాలి : ఎంపీడీవో



**పినపాక, అక్టోబర్ 21, నినాదం న్యూస్**

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ సోమవారం తెలియజేశారు. మండలంలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామపంచాయతీలో ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు మునగ సాగుపై అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులు సంప్రదాయ సాగు విధానంలో వరి, పత్తి మిరప వంటి పంటలనే నమ్ముకుని సాగు చేస్తున్నారని, ప్రత్యమ్నాయ పంటలపై దృష్టి సారించి ఆర్థిక లాభాలను ఆర్జించవచ్చు అని సూచించారు. అందులో ముఖ్యంగా మునగ సాగుకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ప్రోత్సాహకాలు, కల్పిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవగాహన సమావేశంలో మునగ సాగు విధానాలు , మార్కెటింగ్ అంశాలను వివరించి, రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. మండలంలో మునగ సాగుకు ఆసక్తి ఉన్న రైతులు ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు. అనంతరం తోగ్గుడెం, ఏడూళ్ళ బయ్యారం పల్లె ప్రకృతి వనాలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యదర్శులను, సిబ్బంది పని తీరును అభినందించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో నర్సరీల నిర్వహణ సక్రమంగా ఉండాలని, ముఖ్యంగా గ్రామాల్లో, పల్లె ప్రకృతి వనాల్లో తొలగించిన కోనో కార్పస్ మొక్కల స్థానంలో, ఆయా గ్రామ పంచాయతీ నర్సరీల్లో ఉన్న ఎత్తైన మొక్కలను వాటి స్థానంలో నాటాలని సూచించారు. అలాగే ప్రతి పంచాయతీలో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధిలైట్లు, చెత్త సేకరణ పనుల్లో అలసత్వం, నిర్లక్ష్యం లేకుండా మల్టీపర్పస్ వర్కర్లు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జైపాల్ రెడ్డి సాంబశివరావు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

**- పినపాక ఎంపీడీవో రామకృష్ణ**

**పినపాక(అక్టోబర్ 21) నినాదం న్యూస్**



పినపాక మండలంలో ప్రతి ఒక్క గ్రామపంచాయతీలో మరుగుదొడ్డి, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ సోమవారం తెలియజేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీలో ఏ మేరకు ఇంకుడు గుంతల నిర్మాణం జరిగిందనేది తెలియజేయాలని ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామ పరిధిలోని ఇంకుడు గుంతలపై రిపోర్టు అందజేయాలని అన్నారు. ప్రతి ఒక్క ఇంటికి మరుగుదొడ్డి, ఇంకుడు గుంత తప్పనిసరిగా నిర్మించుకోవాలని ప్రజలను కోరారు. గ్రామాలలో మరుగుదొడ్డి, ఇంకుడు గుంత నిర్మాణాలు చేపట్టాని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి ఒక్కరు ఇంకుడు గుంత నిర్మించేలా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శులను, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ యొక్క కార్యక్రమంలో పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీవో వీరభద్ర స్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శులు మొదలైన వారు పాల్గొన్నారు.

## 8వ రోజు అయ్యప్ప స్వాములకు అన్నదానం

**కోదాడ (అనంతగిరి),**

**అక్టోబర్ 21 (నినాదం న్యూస్):**



తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానంలో 8 వ రోజు సోమవారం సైతం అన్నదానం కొనసాగింది. దాతల సహకారంతో 48 రోజులపాటు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని దాతలు ఎవరైనా ఉంటే సహాయ సహకారాలు అందించేందుకు దేవాలయ కమిటీని సంప్రదించవలసిందిగా దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య,యరసాని వీరయ్య, గాదం శ్రీను, ఈదుల రాజేష్, దండు రమేష్ గరుడ పల్లి ఉపేందర్, 270 మంది అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే బాలునాయక్**

**చింతపల్లి, అక్టోబర్ 21 (నినాదం న్యూస్)**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు, మండలంలోని కురుమేడు కేంద్రాలలో సోమవారం ఆయన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. రైతు పండించిన ప్రతి గింజను తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోరాదని ఆయన సూచించారు. గిట్టుబాటు ధర పొందడానికి ధాన్యాన్ని ఎండబెట్టి తీసుకురావడం ఎంతో మంచిదని ఆయన సూచించారు. రైతులను ప్రోత్సహించడానికి పండించిన సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్న ఘనత తమకు ప్రభుత్వానికే దక్కిందని ఆయన అన్నారు. ధాన్యం ఆరబెట్టడానికి కావలసిన సౌకర్యాలను రైతులకు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు,మాల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, వైస్ చైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి, ఏ డి ఏ శ్రీలక్ష్మి, తాసిల్దార్ రమాకాంత్, ఎంపీడీవో సుజాత,ఏవో. శ్రావణ కుమారి, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎస్. వేణు కుమార్, సీఈఓ రాజ శేఖర్ రెడ్డి, మాజీ ఎంపి పి.కొండూరు భవాని పవన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతం సంజీవరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగ భూషణం, నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, హరిలాల్ నాయక్, జంగిటి నరసింహ యాదవ్, డి. శ్రీనివాస్ యాదవ్, కాయితి జితేందర్ రెడ్డి, సరస్వతి శత్రుఘ్న రాజు, ఈరటి మల్లేష్ యాదవ్, ఎండి రియాజ్ పాషా, ఎండి జహంగీర్, కాసారపు శ్రీనివాస్, ఎలిమినేట్ నరసింహ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, ఏ ఈ ఓ లు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ పర్యవేక్షణలోనే

# ఆదాయ, వ్యయాల నియంత్రణ

**- 2006 లోనే 8 ఎకరాల 20 కుంటల భూమి ఎండోమెంట్‌కు బదిలీ**

**- అసత్య ప్రచారంపై తీవ్రఖండన**

**- ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి**

**కారేపల్లి అక్టోబర్ 21 నినాదం న్యూస్**



ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ కోట మైసమ్మ దేవాలయానికి సంబంధించి 2006 సంవత్సరంలో 8 ఎకరాల 20 కుంటల భూమిని ఎండోమెంట్ కు బదిలీ చేశామని దేవాదాయ శాఖ పరివేక్షణలోనే ఆదాయ వ్యయాల నియంత్రణ ఉంటుందని ఎలాంటి అపోహలకు తావు లేదని తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు అన్నారు. కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ చట్టం గురించి ఆస్తులపై సరైన సమాచారం తెలుసుకోకుండా కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆక్షేపిస్తున్నట్టు తెలిపారు. ఎండోమెంట్ సిబ్బంది మండల అధికారులు గ్రామ సర్పంచ్ పెద్దల సమక్షంలోనే 8 ఎకరాలు 20 గుంటలు ఆలయ ప్రాంగణంతో సహా అప్పగించినట్లు తెలిపారు. దసరా మిగతా సమయంలో దుకాణాల వేలం పాటలు వాహన పూజలు మొత్తం దేవస్థానానికి చెందుతుందని తెలిపారు. వీటి ద్వారా సమకూరిన పైకం పూర్తిగా బ్యాంకు లోనే జమ చేయడం జరుగుతుందన్నారు. ఆదాయ వ్యయాలకు సంబంధించి దేవాదాయ శాఖ ఈవో పర్యవేక్షణలోనే ఉంటుందన్నారు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ అనుమతితోనే జమ ఖర్చులు నిర్వహిస్తారని ఎండోమెంట్ ఈఓకే వీటిపై పూర్తి అధికారాలు ఉంటాయన్నారు .ఆలయ చైర్మన్ అయినా తనకు స్వతహాగా ఎలాంటి అధికారాలు ఉండవని , దేవస్థానానికి అప్పగించిన స్థలంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న వివిధ సత్రాలు కళ్యాణ మండపం ఫంక్షన్ హాలు ద్వారా వచ్చే ఆదాయం సంబంధిత బ్యాంకులో ఈవో చే డిపాజిట్ చేయబడుతుందన్నారు .అదేవిధంగా వివిధ కిరాయిల ద్వారా గత సంవత్సరం 4, లక్షల 58 వేల 200 రూపాయలు రాగా ఈ సంవత్సరం నాలుగు లక్షల 75 వేల 900 రూపాయలు వచ్చినట్లు తెలిపారు దేవాలయ స్థలంలో నిలిపిన వాహనాల పూజల ద్వారా గత సంవత్సరం మూడు లక్షల 60 వేల ఆదాయం వచ్చినట్లు తెలిపారు ఈ సంవత్సరం మూడు లక్షల 74 వేల ఒక వంద రూపాయలు రాగా బ్యాంకు లోనే జమ చేసినట్టు తెలిపారు ఆలయ పరిసరాల్లో సత్రాలు ఫంక్షన్ ద్వారా ఫంక్షన్ హాల్ ద్వారా గత సంవత్సరం మూడు లక్షల 15 వేల 300 రూపాయలు జమ కాగా ఈ సంవత్సరం ఆరు నెలల వ్యవధిలో ఒక లక్ష 81 వేల 800 రూపాయలు బ్యాంకులో జమ చేసినట్టు తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ కు ఆదాయ వ్యయాలకు సంబంధించి ఎటువంటి లావాదేవీలు చేసే అధికారం ఉండదన్నారు. ఆలయ బోర్డు చైర్మన్ కమిటీ సభ్యులు నియమించుటకు 30 బై 87 ద్వారానే చట్ట ప్రకారం నియామకం జరుగుతుందని తెలిపారు ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా తమ వంతు సహకారం పూర్తిగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎండోమెంట్ ఈవో కొండ కింది వేణుగోపాలచార్యులు జూనియర్ అసిస్టెంట్ లలిత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జాతర ఆదాయ లెక్కింపు

మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కూటమైసమ్మ అమ్మవారి ఆలయంలో దసరా సందర్భంగా నిర్వహించే జాతర సోమవారంతో ముగిసింది. దీనికి సంబంధించిన రెండవ దఫా హుండీలు ఇతర ఆదాయాలను ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి కొండ కింది వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. గత సంవత్సరం జాతర ఆదాయం 26,26,737 రూపాయలు రాగా ఈ సంవత్సరం 27,17,949 రూపాయలు సమకూరింది. వేలం హక్కుల ద్వారా ఆదాయం తగ్గగా ఇతర ఆదాయాలు స్వల్పంగా పెరగడంతో మొత్తంగా ఈ సంవత్సరం జాతర ఆదాయం 91,212 రూపాయలు పెరిగినట్లు పేర్కొన్నారు.

# గిట్టుబాటు ధర కల్పించాలి



**ఆళ్లపల్లి అక్టోబర్ 21 నినాదం న్యూస్**

రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పిస్తూ పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు గొగ్గెల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముట్టడించి రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మండల కేంద్రాల్లో వరి కొనుగోలు కేంద్రంతోపాటు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వరి మొక్కజొన్న తదితర పంటలకు ప్రభుత్వం 500 బోనస్ ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ శకుంతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు మాచర్ల సత్యం, ఈసం సమ్మయ్య, రాంబాబు, జోగ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

**- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 21 నినాదం న్యూస్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 35 దరఖాస్తులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదు లను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతీ ఫిర్యాదును సమీక్షించడానికి ప్రత్యేకంగా ప్రతి కార్యాలయంలో అధికారికి బాధ్యత అప్పగించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, ఫిర్యాదులను యంత్రాంగం దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం పిర్యాదుల దరఖాస్తులు పరిష్కారంపై పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందజేసే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని జియా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు వివిధ విభాగాలకు పంపించడం జరిగిందని, వాటిని పరిష్కరించడానికి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

(మొదటిపేజీ తరువాయి..)

అభివృద్ధి చెందడానికి పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని కలెక్టర్ అన్నారు. జిల్లా ఎస్పి రోహిత్ రాజు ముందుగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ని ఆహ్వానించగా పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు.

**పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి**

**: ఎస్పి రోహిత్ రాజు**

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేని అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, అమరులైన పోలీసులకు ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి ప్రజల కోసం, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం ఫణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అన్నారు. అమర వీరులయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31 జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గడిచిన సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులయిన 214 మంది పేర్లను అడిషనల్ ఎస్పి ఆపరేషన్స్ టి. సాయి మనోహర్ చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పిలతోపాటు హాజరైన అధికారులు అంతా పోలీసు అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి టి. సాయి మనోహర్, డిఎస్పిలు చంద్రభాను, రెహమాన్, మల్లయ్యస్వామి, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణలతోపాటు సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీసు కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 21 నినాదం న్యూస్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకుని జిల్లాలోని అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద, స్మృతి పరేడ్‌లో భాగంగా కలెక్టర్, ఎస్పీ, బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పోలీసు అమరవీరులకు ఘన నివాళులర్పించారు. విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ, పోలీస్ శాఖ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భంలోనూ పోలీసు వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ గారు తెలిపారు. అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 31 వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని ,ఇది అభినందనీయమని, అలాగే పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరఫున ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. అక్టోబర్ 21,1959 సంవత్సరంలో లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద మన పోలీసులు విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ మన వారిపై అక్రమంగా దాడి చేసి 10 మంది పోలీసులను హతమార్చినదన్నారు. అప్పటి నుంచి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డే ను ఘనంగా నిర్వహిస్తోందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివని, ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లిలో దశాబ్దాల క్రితం మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండేదని,జిల్లా పరిధిలో 18 మంది పోలీసులు సంఘవిద్రోహశక్తులతో పోరాడి చిరస్మరణీయులైన విషయం గుర్తు చేశారు. అలాగే పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో ఎస్పీ సమావేశం అయి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి అవసరాలైన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్ లు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక రవాణా చేసే వాహనాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలి

**•పలు శాఖల అధికారులతో సమీక్ష**

**•భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 నినాదం న్యూస్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ మినీ హాలులో రెవెన్యూ, పోలీస్, టిజి ఎండిసి, మైనింగ్, రవాణా, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, భూ గర్భ జలాలు తదితర శాఖల అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిమితికి మించి ఇసుక రవాణా చేయడం వల్ల రహదారులు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రమాదాల నియంత్రణకు నిరంతర పర్యవేక్షణ చేయాలని, అలాంటి వాహనాలకు జరిమానా విధించాలని ఆయన ఆదేశించారు. పరిమితికి మించి ఇసుక రవాణా చేసే వాహనాలు నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టీజీఎండిసి అధికారులను ఆదేశించారు. గతంలో ఇసుక తీయడానికి అనుమతి ఇచ్చిన అన్నారం, చిన కాళేశ్వరం ప్రాజెక్టుల్లో వర్షాలు, వరదలు వల్ల అనుమతి ఇచ్చిన మేరకు ఇసుక తీయలేకపోయారని తిరిగి అనుమతి ఇచ్చేందుకు టిజి ఎంఐడిసి ఎండి కి సిఫారసు చేయాలని సూచించారు. అధిక ఇసుకలోడుతో వెళ్తున్న వాహనాల నుండి ఇసుకను సంబంధిత మండల తహసీల్దార్ పర్యవేక్షణలో దిగుమతి చేసి అట్టి ఇసుకను ప్రభుత్వ కార్యక్రమాల కు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మైనింగ్ ఏడి జయరాజ్, టిజిఎండిసి పిఓ శ్రీరాములు, డిపిఓ నారాయణరావు, రావాణా శాఖ అధికారి సంధాని, కాటారం డిఎస్పి రామ్మోహన్ రావు, ఇరిగేషన్ డిఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐ.సీ.డీ.ఎస్‌ను రక్షించుకుందాం

**- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం**



**సత్తుపల్లి, అక్టోబర్ 21 నినాదం (న్యూస్)**

కార్మికులను కట్టుబానిసలుగా చేసేలా ప్రభుత్వాల విధానపర నిర్ణయాలు ఉన్నాయని, కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేలా గోచరిస్తున్నాయని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు ఆరోపించారు. సోమవారం సత్తుపల్లిలోని రావి వీరవెంకయ్య భవనంలో జరిగిన సీఐటీయూ ముఖ్య నాయకుల సమావేశంలో కళ్యాణం ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. లేబర్ కోడ్లు, నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఎత్తివేతకు జరుగుతున్న కుట్ర తగదన్నారు. కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఐసీడీఎస్‌ని నిర్వీర్యం చేయడానికి క్రెచ్ సెంటర్లను తీసుకొచ్చి స్వచ్ఛంద సంస్థలను బలోపేతం చేసే కుట్రకు కేంద్రప్రభుత్వం తెరలేపిందన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం గంగిరెద్దుల్లా తలలూపి సహకరిస్తోందని విమర్శించారు. ఐసీడీఎస్ రక్షించుకోవడానికి అంగన్వాడీలతో పాటు లబ్దిదారులు కూడా భవిష్యత్తులో జరిగే పోరాటాలకు సిద్ధం కావాలని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆశాలకు కనీస వేతనం అమలు చేయకుండా వారితో అన్ని రకాల సేవలు చేయించుకుంటూ శ్రమదోపిడీ చేస్తున్నారని కళ్యాణం మండిపడ్డారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లూరు చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు, వివిధ రంగాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో వ్యక్తి ఆత్మహత్య



బెల్లంపల్లి అక్టోబర్ 21 (నినాదం న్యూస్) మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వెనుకాల గల మహ్మద్ ఖాసీం బస్తీలోని ఇంట్లో చీర్ల కార్తీక్(36)అనే యువకుడు సోమవారం తెల్లవారుజామున ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కుటుంబ కలహాలతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు అంటున్నారు.ఆయనకు కూతురు కుమారుడు ఉన్నారు.కాగా మృతుడు ఓ ప్రైవేట్ బ్యాంకులో పని చేస్తున్నట్లు బంధువులు తెలిపారు.ఈ మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**గరిడేపల్లి అక్టోబర్ 21(నినాదం న్యూస్):** విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని,వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని ఎస్ఐ చలికంటి నరేష్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పోలీస్ స్టేషన్ నందు ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు శాంతి భద్రతలే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారన్నారు.ఎవరికి ఏ సమస్య వచ్చినా పోలీసులు తమ ప్రాణాలొడ్డి విధులు నిర్వహిస్తున్నారని,పోలీసులకు ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు.పోలీసులు పడుతున్న కష్టాన్ని శ్రమను గుర్తిస్తే వారికి అదే సంతోషం ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడిన యువకుడు అరెస్ట్

**మంథని టౌన్, అక్టోబర్ 21 ( నినాదం):** మంథని ఆర్టీసీ డిపో సమీపంలో గంజాయితో పట్టుబడిన పోచమ్మ వాడ యువకుడు కుడుదుల సూర్య వర్ధన్ అనే యువకుడిని సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. యువకుడి నుంచి 91 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. సూర్య వర్ధన్ ను విచారించగా తనతోపాటు సురేష్, సునీల్, తరుణ్, రవి వర్మ లు గత కొంతకాలంగా గంజాయి తాగడం అలవాటుగా చేసుకున్నామని పేర్కొన్నారు. అందరం కలిసి కొంత డబ్బు జమ చేయగా, తాను మహారాష్ట్ర వెళ్లి కార్తీక్ అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లు సూర్య వర్ధన్ చెప్పాడని ఎస్సై తెలిపారు. సోమవారం మధ్యాహ్నం గంజాయి సేవించేందుకు స్నేహితులను పిలుద్దామని అనుకుంటున్నా తరుణంలో పోలీసులు తనను పట్టుకున్నట్లు సదరు యువకుడు అంగీకరించారని ఎస్సై వివరించారు. గంజాయి రవాణా చేసినా, సేవించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు.

**సహాయం చేద్దాం నిండు ప్రాణాలను కాపాడుదాం.**



**జమ్మికుంట, అక్టోబర్ 21 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణానికి చెందిన తులసి రాజేందర్ దుర్గ దంపతుల చిన్న కుమారుడైన తులసి రఘురామ్ శర్మ మాచనపల్లి గ్రామ పరిధిలోని ఎడ్లపల్లె శ్రీ అభాయాంజ నేయస్వామి దేవాలయంలో ధూప దీప నైవేద్య అర్చకులుగా పనిచేస్తున్నారు గత 10రోజులక్రింతం అతడు తీవ్ర అనారోగ్యానికి గురిఅయి జీ.బీ.ఎస్ .గులియన్ బేరో సింగ్రోమ్ వ్యాదిగా యశోదా హాస్పటల్ వైద్యులు తెలిపారు. ప్రాణాపాయ స్తితిలో ఉన్న అతని చికిత్సకై 20లక్షల వరకు అవుతుందని అంత ఖర్చు పెట్టుకునే స్తోమత లేకపోవడం వలన దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్న తల్లిదండ్రులు ఫోన్‌పే నం9573444432 ద్వారా సహాయం చేయాలని తులసి రఘురామ్ శర్మ కోరారు.

# మోడల్ డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించండి.

## ప్రజా ఫిర్యాదు భాగంలో డి వై ఎఫ్ ఐ వినతిపత్రం.




ఆసిఫాబాద్ అక్టోబర్ 21(నినాదం న్యూస్ ) కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బెండరా గ్రామం వద్ద గల తెలంగాణ మోడల్ డిగ్రీ కళాశాల లో అనేక సమస్యలతో విద్యార్థిని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డి. వై.ఎఫ్.ఐ. తెలిపారు.ఈ సమస్యను పరిష్కరించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో సోమవారం రోజున జిల్లా ప్రజా ఫిర్యాదు విభాగం లో డిఆర్ఓ గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్ మాట్లాడుతూ మోడల్ డిగ్రీ కళాశాల లో అనేక సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందలు పడుతున్నారనీ వాటిని పరిష్కరించడంలో ఇక్కడి ప్రజాప్రతినిధులు అధికారులు పూర్తిగా విఫలమయ్యారనీ అన్నారు , విద్యార్థులు కళాశాలకు వెళ్లాలంటే 200 మీటర్ల వరకు రోడ్డు సౌకర్యం లేక వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ , అదేవిధంగా జాతీయ రహదారి 363 వద్ద బస్ షెల్టర్ లేక వర్షాకాలం,ఎండాకాలం ఇబ్బందులు పడుతున్నారు, అదేవిధంగా త్రాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు అల్లాడిపోతున్నారు, అంతేకాదు ప్రహరీ గోడ, మైదానం లేదనీ చుట్టుపక్కల మొత్తం అటవీ ప్రాంతం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ , నీటి సౌకర్యం లేక మరుగుదొడ్లను ఉపయోగించుకోవడం లేదనీ, విద్యార్థులకు ఇబ్బందులు ఎదురు అవుతున్నా యని వెంటనే మోడల్ డిగ్రీ కళాశాల సమస్యను పరిష్కరించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ గా కోరుతూన్నామనీ తెలిపారు.,ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జాడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉపరీతల గనుల్లో స్థానికులకు దక్కని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు?



**ఆసిఫాబాద్ అక్టోబర్ 21(నినాదం న్యూస్ ):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, గోలేటి ఏరియా లోని కైరిగూడ ప్రాంతంలోనీ ఉపరీతల గనుల్లో స్థానికులకు ఉద్యగ, ఉపాధి అవకాశాలు లభించడం, కల్పించడం లేదు.కైరిగూడ ప్రాంతం సమీపంలో టెండర్ ద్వారా పని దక్కించుకొన్న జీ. ఆర్. ఎన్. కంపేని,స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తే వారు కార్మిక చట్టాలు, హక్కుల గూర్చి ప్రశ్నించే అవకాశం ఉన్నాదని అందువలనే స్థానికులకు అవకాశం కల్పించడం లేదని తెలుస్తోంది. ఈ ప్రాంతంలో టెండర్ ద్వారా పని పొందిన, జీ.ఆర్.ఎన్. కంపెనీ ఇతర రాష్ట్రాల నుండి కార్మికుల్ని తీసుకువచ్చి, ఇక్కడ పనులను కొనసాగిస్తున్నారు. ఇక్కడి ప్రజ ప్రతినిధులు, రాజకీయ నాయకులు, కార్మిక సంఘ నాయకుల సిఫార్సుల మేరకు కొందరికి మాత్రమే కేవలం 8నుండి 10 శాతం మందికి ఉఫాది అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘ నాయకులు,జీ. ఆర్. ఎన్. కంపెనీ ఇచ్చే ముడుపులు తీసుకుంటూ నోరు మెదపడం లేదని ఆరోపణలు వెలువాడుతున్నాయి . స్థానికులకు ఉపాధి కల్పించక పోయిన మౌనంగా ఉంటున్నారు. నిజానికి ఈ ప్రాంతం లో పని దక్కించుకొన్న కాంట్రాక్టర్లు,85శాతం స్థానికులకె ఉఫాది అవకాశాలు ఇవ్వాలి, కానీ ఆలా ఇవ్వడం లేదు, కేవలం 10శాతం లోపే ఉఫాది, ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నారు, మిగతా వారిని ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చి ఇక్కడ పని కల్పిస్తున్నారు. ఈ ప్రాంతం లో పని చేస్తున్న జీ.ఆర్ ఎన్.కంపెనీ అన్ని రకాల నియమ నిబంధనలు తుంగలో తొక్కుతున్న, ప్రశ్నించేవారు లేకపోవడం తో జీ. ఆర్. ఎన్. కంపేని వారు ఇష్ట రాజ్యాంగ పనులు కొనసాగిస్తున్నారు. అంతే కాకుండా ఉపరీతల గనుల కోసం భూములు కోల్పోయిన గిరిజనులు, ఇటు భూములు కోల్పోయి, ఆటు ఉపాధి లభించక వారి జీవితాలు అగమ్య గొచరంగా తయారయినాయి. వారికి ఇవ్వాల్సిన నష్ట పరిహారంలో సైతం పలు అవక తవకలు జరిగినట్లు గిరిజనలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీ. ఆర్. ఎన్ కంపెనీ వారు కార్మిక చట్టాలు, హక్కులు కాలరా స్తున్న, పర్యవేక్షించాల్సిన సింగరేణి అధికారులు, కంపెనీ వారికి తొత్తులుగా వ్యవహరిస్తూ, కంపెనీ వారికి సహకారిస్తున్నారు. ఇకనైన అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు స్థానికులకు ఉఫాది కల్పించాలని కోరుతూన్నారు.

# సన్రైజ్ స్కూల్ విద్యార్థుల పోలీస్ స్టేషన్ సందర్శన



**గరిడేపల్లి అక్టోబర్ 21(నినాదం న్యూస్)**కీతవారిగూడెం గ్రామంలో గల సన్రైస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థుల పాఠ్యాంశంలో భాగంగా పోలీస్ స్టేషన్,ఫైర్ స్టేషన్,బ్యాంక్,పోస్ట్ ఆఫీస్,హాస్పిటల్ గురించి కూడా విద్యార్థులు తెలుసుకోవాలని, వాటిని సందర్శించాలని, నేటి విద్యార్థుల్లో పోలీస్ అంటే ఒక (ఫోబియా) భయం దాగి ఉన్నదని ఆ భయం పోవాలనే ఉద్దేశంతో పోలీస్ స్టేషన్ కు విద్యార్థులను తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. పోలీస్ స్టేషన్లో విద్యార్థులు లాకప్, రికార్డు రూమ్, స్టేషన్ గురించి తెలుసుకున్నారు. ఎస్సై చలి కంటి నరేష్ గారు విద్యార్థుల యొక్క చదువు నడవడికను తెలుసుకొని భవిష్యత్తులో మీరు కూడా డాక్టర్లు ఇంజనీర్లతో పాటు పోలీస్ ఉద్యోగం కూడా చేయాలని, విద్యార్థుల తో మాట్లాడడం చాలా ఆనందంగా ఉన్నదని ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ అల్తాఫ్ హుస్సేన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను కలిసిన యువజన కాంగ్రెస్ నేత టేకుల శ్రావణ్



**జమ్మికుంట, అక్టోబర్ 21 (నినాదం న్యూస్)** హుజరాబాద్ పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ నేత టేకుల శ్రావణ్ సోమవారం మానకొండూరు శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ని మర్యాదపూర్వకంగా కలిసి తన కుమారుడి మొదటి జన్మదిన వేడుక సందర్భంగా ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అల్లెపు విజయ్ చెంచెల మనిదీప్ తదితరులు ఉన్నారు

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



చింతపల్లి, అక్టోబర్ 21(నినాదం న్యూస్) మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన గడిగంటి శాంతమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సోమవారం నసర్లపల్లి కి వెళ్ళి శాంతమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, మాజీ ఎంపిపి భవాని పవన్ కుమార్, పి ఎ సి ఎస్.చైర్మన్ జాల నర్సింహా రెడ్డి,కొండల్ యాదవ్,యువజన విభాగ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికి జైలు



మహాముత్తారం, అక్టోబర్ 21 (నినాదం న్యూస్): మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికి భూపాలపల్లి కోర్టు జైలు శిక్ష విధించినట్లు మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం మాదారం గ్రామానికి చెందిన బొచ్చుల సమ్మయ్య అనే వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్షతో పాటు వెయ్యి జరిమాన, పోలంపల్లి గ్రామానికి చెందిన ఎండి అలీమ్ అనే వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష వెయ్యి జరిమాన విధించి పరకాల సబ్ జైలుకి తరలించినట్లు ఆయన తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ



**తుంగతుర్తి,అక్టోబర్ 21(నినాదం న్యూస్):** నాగారం మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం ఆకస్మిక తనిఖీ చేశారు.సాధారణ కాన్పులు జరిగేలా ప్రోత్సహించాలని అవసరమైన మందుల జాబితాను తయారు చేసి రిజిస్ట్రేషన్ నందు పొందుపరచాలని పి హెచ్ సి లో నిర్వహించు వివిధ రకాల రికార్డులను,రిజిస్టర్లను తనిఖీ చేసి హెచ్చరించారు.ఆరోగ్య సిబ్బంది సమయపాలన క్రమం తప్పకుండా పాటించాలని లేనిచో శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బిపి,షుగర్ ఇతర అసంక్రమిక వ్యాధులకు చికిత్సలు ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో ఉండేల చూసుకోవాలని ఆరోగ్య సిబ్బంది ఎప్పుడు ప్రజలతో మమేకమై ఉండాలని సూచించారు.ఓపి రూమ్,ఔషధాల శాల తనిఖీ చేసి అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని హెచ్చరించారు.

## ఈ నెల 24న మినీ జాబ్ మేళా
### జిల్లా ఉపాధికల్పన అధికారి రజనికిరణ్

**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 21 నినాదం న్యూస్ ):** జిల్లా కేంద్రంలోని ఐ.టి.ఐ. కళాశాల ఆవరణలో ఈ నెల 24వ తేదీ ఉదయం 11 గంటలకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధికల్పన అధికారి రజనికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్-మంచిర్యాల సంస్థలో ఖాళీగా ఉన్న 40 బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, అభ్యర్థులు డిగ్రీ పూర్తి చేసి 18-30 సం?ల మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9110368501, 9640731731 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 21 నినాదం న్యూస్** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ నేషనల్ లెవల్ మానిటర్స్ సభ్యులు సి.వి. బాలమురళి, కె. హెచ్. సునీల్, గణాంక అధికారి సత్యం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వ ర్రావు లతో కలిసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు చేపట్టవలసిన కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ నేషనల్ లెవల్ మానిటర్స్ సభ్యులు ఈ నెల 15 నుండి 19వ తేదీ వరకు జిల్లాలోని 4 మండలాలలో ఎంపిక చేసిన 10 గ్రామపంచాయతీలలో పర్యటించి గ్రామాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగిందని, ఆయా గ్రామాలలో కొనసాగుతున్న పనుల వివరాలతో రూపొందించిన నివేదికల ప్రకారం తదుపరి కార్యచరణ రూపొందించి ప్రణాళికబద్ధంగా పనులు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల నుండి మండల కేంద్రానికి అనుసంధానమయ్యే బి.టి. రోడ్లు, మరమ్మత్తులు, పెన్షన్, భూగర్భ జల, వంతెనలు, సెగ్రిగేషన్ షెడ్లతో పాటు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఇతర ప్రజా ప్రయోజనకర పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి క్రిషి సంచాయ్ యోజన, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన పథకాల క్రింద గ్రామాలలో వ్యవసాయానికి సాగునీరు, త్రాగునీరు, గ్రామాలను మండల కేంద్రాలకు అనుసంధానం చేసే అంతర్గత రహదారుల ఏర్పాటుపై అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి, వయోజన విద్య, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, పంచాయతీ శాఖ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గ్రామీణాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి: కలెక్టర్ వెంకటేష్ దోత్రే.
## ఏ. ఆర్. హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం.



**ఆసిఫాబాద్ అక్టోబర్ 21(నినాదం న్యూస్ )** ఎండనక, వాననక ప్రతినిత్యం ప్రజల భద్రతా రక్షణ కోసం పోలీసులు పాటుపడడం వల్లనే ఈరోజు ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన జీవితం గడపటం జరుగుతుందని, కాబట్టి పోలీసుల సేవలను మరువలేనివని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం రోజున జిల్లా ఏఆర్ హెడ్ కోటర్స్ లో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, పాటు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు , జిల్లాలోని పోలీసు ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్ పి, కలెక్టర్ పోలీసుల యొక్క గౌరవ వందనం స్వీకరించినారు అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లాలో అమరులైనటువంటి పోలీస్ కుటుంబ సభ్యులను పలకరించి వారితో మాట్లాడడం జరిగింది. అనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్, ఎస్పీ గారితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. గౌరవ జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ....పోలీసులు ఎలాంటి కఠిన పరిస్థితుల్లోనైనా విధులు నిర్వహించడం ద్వారానే ప్రజల భద్రతకు తోడ్పాటు పడటం జరుగుతుందని కాబట్టి పోలీసుల సేవలు ఎప్పటికీ మరువలేను అని,విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తుకు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారి త్యాగం మరువలేనిది. వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యత. నేర పరిశోధన, ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు ఎంతో గొప్పవి. మన కళ్ల ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసు, కాబట్టి వారందరికీ మర్యాద, గౌరవం, విలువ ఇవ్వాల్సిన అవసరం ఉంది. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నాం. వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం, ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకితం చేసిన వారందరికీ వందనం.దేశ రక్షణ కోసం అసువులు బాసిన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కి జోహార్లు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతిభద్రతల పరిరక్షణ కోసం కాపలా ఉంటారు, ఎండా, వాన, పగలు, రాత్రి అని తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగలను కూడా త్యజించి , ప్రజల కోసం జీవించే పోలీసులకు వారి త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగం చిరస్మరణీయం. పోలీస్ త్యాగదనులకు వందనం, అభివందనం. ధన్యవాదాలు తెలియజేశారు.

ఎస్పీ డి వీ శ్రీనివాసరావు మాట్లాడుతూలి.... విధి నిర్వహణలో భాగంగా అమరులైన ఎందరో పోలీస్ కుటుంబాల త్యాగాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న ఈ శాంతియుత సమాజమని, అమరులైన పోలీస్ కుటుంబాలకు ఎల్లవేళలా పోలీస్ శాఖ సహాయ సహకారాలు ఉంటాయని వారు ఎప్పటికీ కూడా పోలీస్ కుటుంబంలో సభ్యులే అని తెలియజేశారు. దేశవ్యాప్తంగా పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ విధులను నిర్వహించే క్రమంలో ప్రాణాలను అర్పించిన అమరవీరులను గౌరవంగా స్మరించేందుకు ఈ రోజు అంకితం.ప్రతి రోజు ఎన్నో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటూ, దేశ ప్రజల సురక్షిత జీవితాల కోసం తమ జీవితాలను పణంగా పెడతారు. పోలీసు అమరవీరులు, ప్రజల భద్రత కోసం, శాంతి కోసం తమ ప్రాణాలను అర్పించిన ఘనత గల వ్యక్తులు. ఈ అమరవీరులు మనందరికీ స్ఫూర్తిగా నిలుస్తారు తెలిపారు.ఈ కార్యక్రమం లో పోలీస్ అధికారులు, సిబ్బంది, అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పట్టణ భరోసా సోషల్ మీడియా ఇంఛార్జుల నియామకం

**బెల్లంపల్లి అక్టోబర్ 21 (నినాదం న్యూస్)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించబోయే బెల్లంపల్లి పట్టణ భరోసా బాట కార్యక్రమాలకు సోషల్ మీడియా ఇంచార్జి లుగా ఎల్తూరి శంకర్,పైడిమల్ల చంద్రశేఖర్,మద్దెల గోపి లను నియమించినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పట్టణంలోని ప్రజల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ అధికారులు,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా పట్టణ భరోసా కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.





## ఎన్నికలలో పట్టుబడ్డ మద్యం సీసాలు ధ్వంసం : ఎస్సై చలిగంటి నరేష్



**గరిడేపల్లి అక్టోబర్ 21(నినాదం):** ఎన్నికలలో పట్టుబడ్డ మద్యం సీసాలు ధ్వంసం చేసినట్లు ఎస్సై చలిగంటి నరేష్ తెలిపారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నందు జిల్లా ఎక్సైజ్ ఎస్పీ ఆదేశాల మేరకు హుజూర్ నగర్ ఎక్సైజ్ ఎస్ఐ వెన్నెల,మరియు పోలీస్ స్టేషన్ ఎస్ఐ చలికంటి నరేష్ మరియు వారి సిబ్బందితో గత అసెంబ్లీ,లోక్ సభ,ఎన్నికల్లో పట్టుబడి నాటుసార, మద్యాన్ని సీజ్ చేసిన ధ్వంసం చేశారు.48 కేసులలో 185 లీటర్లు మద్యం,111 లీటర్లు నాటుసార ని ధ్వంసం  చేశామన్నారు.

## రక్తదాన శిబిరం.. వ్యాసరచన పోటీలు



**8 ఇంక్లైన్ కాలనీ, అక్టోబర్ 21( నినాదం):** పోలీస్ అమర వీరులు దినోత్సవం సందర్భంగా సోమవారం8వ కాలని ఈవీఎస్ ఎన్జీవో చైర్మన్ ఇరికి మహేష్ ఆధ్వర్యంలో  నిర్వహించిన శిబిరంలో 35 మంది రక్తదానం చేశారు. అలాగే నేటి సమాజంలో పోలీస్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో  కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, మారేలి రాజిరెడ్డి, మందల కిషన్ రెడ్డి, యాదగిరి తిరుపతి, చక్ర పాణి, ఆకుల శశికుమార్, తిరుపతి రెడ్డి, అనుమ రాములు, ఇరికి రాజేశ్వరి, అవినాష్, సారయనాయక్, కుమార్ , కులం రమేష్, అంకం కుమార్ పాల్గొన్నారు.

## పత్తి క్వింటల్ గరిష్ట ధర రూ 7000...



**జమ్మికుంట అక్టోబర్ 21(నినాదం న్యూస్)**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు కాటన్ విడి పత్తి 2210 క్వింటాళ్లు 251 వాహనాలలో సోమవారం రైతులు విక్రయానికి తీసుకురాగా పత్తి క్వింటాల్ కు గరిష్ట ధర రూ7000 మోడల్ ధర రూ6,800 కనిష్ట ధర రూ6000 చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారని మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రైతులు ప్రభుత్వ నియమ నిబంధన మేరకు పత్తిలో తేమ లేకుండా ఇంటి వద్దనే ఎండబెట్టి నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని మార్కెట్ సెక్రటరీ మల్లేశం రైతులకు సూచించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 21 నినాదం న్యూస్** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండల కేంద్రానికి చెందిన కోరల్ల శ్వేత తాను ఎల్లక్కపేట శివారులో పట్టా భూమి కలిగి ఉన్నానని, ధరణి రికార్డులలో ఇట్టి భూమి అసైన్డ్ భూమిగా చూపుతోందని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

బహుజన్ ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు మొయ్యి వేణుగోపాల్ తన దరఖాస్తులో మందమర్రి పట్టణంలో డా. బి. ఆర్. అంబేద్కర్ భవనం కొరకు కేటాయించిన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇట్టి భూమి కబ్జాలకు గురి కాకుండా ప్రహరీగోడ నిర్మించాలని కోరారు. కాసిపేట మండలం పెద్ద ధర్మారం గ్రామానికి చెందిన సంకూరి రాజలింగు తనకు కాసిపేట శివారులో ఉన్న పట్టా భూమి మామిడిగూడ చెరువులో ముంపుకు గురైనట్లుగా ఆన్లైన్లో చూపుతోందని, ఈ పొరపాటును సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం పొనకల్ సెక్టార్ గోండుగూడ అంగన్ వాడి కేంద్రంలో సహాయకురాలిగా ఉన్న డి. నాగమణి తాను 5 సంవత్సరాలుగా ఇదే కేంద్రంలో పని చేస్తున్నానని, తనను ధర్మారం అంగన్వాడి కేంద్రానికి బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

లక్షెట్టిపేట ఇటిక్యాల గ్రామానికి చెందిన బుద్దే పోచయ్య తాను ఉంటున్న ఇల్లు తన పూర్వీకుల నుండి సంక్రమించిందని, ఇట్టి ఇల్లు గల భూమి ఆబాది ((గ్రామకంఠం)లో ఉన్నట్లుగా ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలం రైల్వేకాలనీకి చెందిన మల్కరి లక్ష్మి తన అత్తమ్మ తాండూర్ తహసిల్దార్ కార్యాలయంలో వి.ఆర్.ఏ.గా విధులు నిర్వహిస్తున్న సమయంలో అనారోగ్య రీత్యా మృతి చెందారని, తన భర్త కూడా మృతి చెందారని, ఎవరు లేకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నానని, తనకు వారసత్వంగా అట్టి వి.ఆర్.ఏ. ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని గర్మిళ్ల శివారుకు చెందిన రంగు ఈశ్వర్, రంగు శంకర్, రంగు మల్లేష్, రంగు రాజయ్యలు తమకు గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉందని, ఇట్టి భూమికి వేరువేరుగా పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామస్తులు తమ గ్రామ పరిధిలోని చెరువుకు సంబంధించిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని సొమ్ము చేసుకుంటున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి నక్షా ప్రకారం చెరువు భూమిని స్వాధీన పరుచుకుని కాపాడాలని దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 21 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారించి అధికారులు సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలో పోలీసుల సేవలు మరువలేనివి







**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (నినాదం న్యూస్)** శాంతి భద్రత పరిరక్షణలో పోలీసుల సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు . సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాత ఎస్పి కార్యాలయంలో పోలీసు అమరవీరులకు  నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మృత్యువు తోనే పోరాటం చేస్తూ ముందుకు సాగే పోలీసు వ్యవస్థ అన్ని ప్రభుత్వ శాఖల కన్నా ఎంతో కీలకమైనదని అన్నారు. పోలీసు అమరవీరులను స్మరించుకుం టూ అక్టోబర్ 21న అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపు కుంటామని గుర్తు చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమర పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నా రంటే అందుకు కారణం పోలీసులేనని తెలి పారు. అనంతరం పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు అనంతరం కళాకారులు తమ పాటల ద్వారా పోలీసుల గొప్పతనాన్ని తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలోని పూల సెంటర్ నుండి సంతోష్ బాబు విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపర్ ఇంటెండెంట్ లక్ష్మా నాయక్ ,అదనపు ఎస్పీ నాగేశ్వర రావు , డిఎస్పీలు సిఐలు,ఆర్ఏలు ,ఎస్సైలు పోలీసు సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# దేవాలయాల జోలికి వస్తే ఊరుకునేది లేదు

## వీహెచ్ పి,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ

**కోదాడ,అక్టోబర్ 21(నినాదం న్యూస్):** హిందువులు, హిందు దేవాల యాలపై దాడులను సహించేది లేదని పలువురు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేసినందుకు నిరసనగా సోమవారం కోదాడ పట్టణంలో బిజెపి నాయకులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం రాజీవ్ చౌక్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. దేవాలయాలపై ఉద్దేశపూర్వకంగా దాడులు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ఘటనకు సంబంధించి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు లాటి ఛార్జ్ చేయడం అమానుషమని లాటి ఛార్జ్ చేసిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.ఆలయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన నింది తులతో పాటు హోటల్లో శిక్షణ పొందుతున్న 150 మంది ఉగ్రవాదులను గుర్తించి శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నబోయిన వెంకట్, విశ్వహిందూ



పరిషత్ జిల్లా అధ్యక్షులు కారంగుల ఉపేందర్, పట్టణ అధ్యక్షులు బస్వోజు విజయ్, మండల అధ్యక్షులు రచ్చ సతీష్, అశోక్,బండారు వెంకటనారా యణ, అఖిల్, నవీన్, బిజెపి నాయకులు కనగల నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, అక్కిరాజు యశ్వంత్, రాధాకృష్ణ, భాగ్యరాజ్, శంకర్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి..

**పిసిసి ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి**

**పలుగుట్ట గ్రామంలో 1.95 కోట్లతో నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం**



**చేవెళ్ల అక్టోబర్ 21(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలం పలుగుట్ట గ్రామంలో సీసీ రోడ్డు పనులు 1.95కోట్ల నిధుల వ్యయంతో పీసీసీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి మండల ఏఈ ప్రభాకర్ గారితో కలిసి పనులు ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ కందవాడ గేటు నుంచి నారాయణదాసు గూడ వరకు వయా పలుగుట్ట కందవాడ మీదుగా వేసే బీటు రోడ్డుకు 1.95 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని అన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సిసి రోడ్లు మంజూరు చేసిందని అన్నారు. పనులు నాణ్యత నువ్వు చేపట్టాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాథమిక ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టి పి సి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, జిఎం నరసింహారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి నాయకులు మల్గారి చిన్న జనార్దన్ రెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పామెనజంగయ్య, యువ నాయకులు గంగిడి మధుసూదన్ రెడ్డి ,రామ్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి, అశోక్, రామయ్య, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గదామలో నామమాత్ర
# రుసుము తీసుకోవాలి

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్ , అక్టోబర్ 21 (నినాదం న్యూస్)**అల్వాల్ లోని స్వర్గదామ నిర్వహకులతో కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి సమావేశం నిర్వహించారు. పేదవారికి దహన సంస్కారాలకు తోడ్పాటు అందించాలని నామమాత్ర రుసు మును తీసుకోవాలని వారితో అభ్యర్థించారు. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు నడుచుకుంటు న్నామని ఇకపై సిఫారసులను కూడా పరిశీలించి తోడ్పాటు అందిస్తామని స్వర్గద్దాం కమిటీ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుద్వారా కమిటీ మెంబర్లు, స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్ జార్జ్, యాదగిరి గౌడ్ ,ప్రేమ్ కుమార్ ,సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ సమస్యలు పరిష్కరించాలి

**కందుకూరి కరుణ శ్రీ**



**అల్వాల్, అక్టోబర్ 21 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ లోని పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం ప్రజావాణిలో డిసి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా సభ్యురాలు కందుకూరి కరుణ శ్రీ వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా రోడ్లు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించని యెడల కాలనీవాసులు తో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలోమాచర్ల శ్రీనివాస్, మల్లికార్జున్ గౌడ్, కృష్ణారెడ్డి,అనురాధ,ఉదయ్, ప్రకాష్, రమాకాంత్,, లక్ష్మీకాంత్, లు పాల్గొన్నారు

# ప్రపంచ స్థాయికి ఎదిగిన రామప్ప చరిత్ర...

**- శిక్షణ పిల్లల భవిష్యత్‌కు మార్గం చూపాలే.. - రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):** యూనెస్కో గుర్తింపు పొందిన రామప్ప చరిత్ర ప్రపంచ స్తాయికి ఎదిగిందని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్, యువ టూరిజం క్లబ్ వాలంటీర్స్ క్యాంప్ 2024 ట్రైనింగ్ ప్రోగ్రాంను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాకతీయుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఈనాడు రామప్ప చరిత్ర ప్రపంచ స్థాయికి ఏ విధంగా ఎదిగిందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణా శిభిరం పిల్లల భవిష్యత్‌కు మార్గం చూపించేలా ఉండాలన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని, రాబోయే తరాలకు మార్గ దర్శకులుగా నిలువాలన్నారు. ఈ శిక్షణలో కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ విజయబాబు తెలంగాణ దేవాలయాల టూరిజంపై మాట్లాడారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు టూరిజం డిపార్ట్మెంట్ చేస్తున్న సర్వీసెస్ గురించి వివరించారు. అసిస్టెంట్ ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ తెలంగాణ టూరిజం పర్యాటక స్థలాలు వాటి విశిష్టత గురించి, ప్రపంచ పర్యాటక సంస్థలు దేశీయ పర్యాటక సంస్థలు రాష్ట్రీయ పర్యాటక డిపార్ట్మెంట్ల గురించి ఎలాంటి కార్యక్రమాలు చేపడతారో టూరిజం ఎలా అభివృద్ధి చెందుతుందనే అంశాలపై వివరించారు. అనంతరం ప్రొఫెసర్ పాండురంగారావు, డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ బొకేతో మంత్రిని సత్కరించారు.

# అల్వాల్ లో ఆటోమీ ప్రారంభోత్సవం




**అల్వాల్, అక్టోబర్21 (నినాదం న్యూస్) :** మచ్చ బొల్లారం డివిజన్ఓల్డ్ అల్వాల్ లోని సాయిబాబా నగర్ కాలనీలో అటోమి హైదరాబాద్ అల్వాల్ ఎడ్యుకేషనల్ సెంటర్ ను ప్రారంభించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ నిర్వాహకులు రవీందర్ సురేష్ విశ్వనాథ రెడ్డి కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సమస్త రిపబ్లిక్ కొరియాలో దాదాపు 500 మంది సైంటిస్టుల అవగాహనతో హెర్బల్ ప్రొడక్ట్స్ తో తయారైన ఆరోగ్యపరంగా సైడ్ ఎఫెక్ట్స్ లేని వస్తువులను అందుబాటులో నుంచి ఆన్లైన్లో మాత్రమే క్రయవిక్రయాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. కంటికి పంటికి శరీర భాగాలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో ఉంటాయని ఉపయోగించి మంచి ఫలితం పొందాలని ప్రజలకు విన్నవించారు. నరేంద్ర మోడీ చొరవతో ఈ ప్రొడక్ట్స్ ను దిగుమతి చేసుకొని ఉమ్మడి రాష్ట్రాలలో పాటు 9 అవుట్లెట్స్ నెలకొల్పామని అన్నారు. అల్వాల్లో నెలకొల్పిన ఈ అవగాహన సెంటర్ ను ఉభయ రాష్ట్రాలలో అగ్రగామియా నెలకొల్పే విధంగా శ్రమించి పాటుపడతామని నిర్వాహకులు తెలియపరిచారు కార్యక్రమంలో రఘుపతి, నిమ్మ అశోక్ రెడ్డి ,కృష్ణ గౌడ్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, సూర్య కిరణ్, భాస్కర్, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యజమాన్యంపై క్రిమినల్ కేసులు
# నమోదు చేయాలి

**బ్యాగరి వెంకటేష్ డిమాండ్**



**అల్వాల్, అక్టోబర్21 (నినాదం న్యూస్)** నారాయణ కళాశాల విద్యార్థి మృతి పైసమగ్ర విచారణ జరిపించాలని యూఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగరి వెంకటేష్ డిమాండ్ చేశారు. నారాయణ బాచుపల్లి క్యాంపస్ లోని అనూష అనే ఇంటర్ ఫస్టియర్ విద్యార్థినీ ఉరేసుకొని చనిపోయిందని దీనిపై సమగ్ర విచారణ జరిపి నారాయణ విద్యాసంస్థల్లో విద్యార్థుల మృతి పై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని కోరుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యు.ఎస్ ఎఫ్ ఐ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఒక ప్రకటన విడుదల చేశారు. అనంతరం యు ఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్ మాట్లాడుతూకార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులను యజమాన్యాలు ఫీజుల కోసం ర ర్యాంకుల కోసం మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం వలనే విద్యార్థులు ఆత్మహత్య చేసుకొని చనిపోతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యంవల్లనేకార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడడమే కాక తల్లిదండ్రుల చావులకు కూడా విద్యాసంస్థలు కారణమవుతుందని తెలిపారు. యజమాన్యాలు విద్యార్థులు చనిపోతే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా హాస్పటల్ తరలించడం ఏంటి అని ప్రశ్నించారు. రోజురోజుకు కార్పొరేట్ విద్యాసంస్థలు ఆగడాలు ఎక్కువవుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే మృతి చెందిన కుటుంబానికి 50 లక్షల రూపాయలను ఆ కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించకుంటే ఆందోళన కార్యక్రమం పిలుపునిస్తామని హెచ్చరించారు.

## జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారిగా వెంకటేశ్వర్లు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 నినాదం న్యూస్** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక అధికారి (ఈడి) టి. వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఇంటి అనుమతులపై ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (నినాదం న్యూస్)** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో మహాదేవపురం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఇంటి నిర్మాణ అనుమతులు ఇప్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. గాజుల రామారం డివిజన్ మహాదేవపురం కాలనీలోని 329/4 - 329/10 గల సర్వే నెంబర్లలో ప్లాట్లకు ఇంటి పర్మిషన్ విషయమై గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డిని కలసి విన్నవించుకున్నారు. ఉప కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరు పర్మిషన్ కోసం అప్లై చేసుకోవాలని అందుకు తమ కార్యాలయం నుండి పూర్తి సహకారం అందిస్తామని సూచించారు. ఇంటి నిర్మాణ అనుమతులపై ఉప కమిషనర్ మల్లారెడ్డి సానుకూలంగా స్పందించడంతో మహాదేవపురం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఇంటి నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న స్థానిక ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంటి నిర్మాణం అనుమతుల కోసం ఇబ్బంది పడుతున్న 329/4 - 329/10 ప్లాట్ యజమానులందరూ వారి వారి ప్లాట్లను శుభ్రపరచుకొని ఇంటి పరిమిషన్ పొందాలని అసోసియేషన్ సభ్యులు సూచించారు.

## రాష్ట్ర రైతు ఆర్గనైజర్ సెక్రెటరీ తెలంగాణ కొమురయ్య పటేల్ కు ఘన సన్మానం



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (నినాదం న్యూస్)** మున్నూరు కాపు పటేల్ రాష్ట్ర రైతు ఆర్గనైజర్ సెక్రెటరీ తెలంగాణ కొమురయ్య పటేల్ కు ఘనంగా సన్మానం, శాయంపేట మండలంలో మున్నూరు కాపు రైతు కుటుంబాల్లో పుట్టిన దామర కొండ కొమురయ్య పటేల్ మరో తెలంగాణ కొమురయ్య పటేల్ రైతుల పక్షాన తెలంగాణ ఉద్యమకారుల పక్షాన బీసీ కులాల రాజ్యాధికార పక్షాన పేద ప్రజల పక్షాన ఎన్నో సామాజిక పోరాటాలు చేసిన నిత్యం ప్రజల పక్షాన్నే పోరాటం చేసే ఉద్యమ నాయకుడు తెలంగాణ కొమురయ్య పటేల్ కు మున్నూరు కాపు రాష్ట్ర సంఘం తరఫున రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర కార్యదర్శి మహేందర్ పటేల్, శివ పటేల్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రంజిత పటేల్ ఘనంగా సన్మానించినారు.ఈ సందర్భంగా తెలంగాణ కొమురయ్య పటేల్ మాట్లాడుతూ ఈ సన్మానం జరగడం నాకెంతో గౌరవంగా ఉందని, సంతోషాన్ని వ్యక్తం చేశారు. మున్నూరు కాపు సంఘాన్ని, రైతుల పక్షాన, బీసీ ప్రజల పక్షాన ముందుకు తీసుకుపోతానని ఆయన అన్నారు.

# షాపూర్ నగర్ భవన నిర్మాణ కార్మికుల అడ్డా, సౌకర్యాలు కల్పించాలి

## కీలు కానీ లక్ష్మణ్




కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (నినాదం న్యూస్) సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు కీలుకాని లక్ష్మణ్, పసుల అంజయ్య మాట్లాడుతూ షాపూర్ నగర్ భవన నిర్మాణ కార్మికులకు ప్రధాన రోడ్డు పక్కన ఉన్నటువంటి అడ్డాను బడా బాబులు బహుళ అంతస్తుల భవనాలు నిర్మించినప్పుడల్లా అడ్డాను తొలగించడం పరిపాటిగా మారిందన్నారు. వేరే దగ్గర చూపించడం ఇప్పుడు ఉన్నటువంటి అడ్డా పూర్తిగా రోడ్డు వెడల్పులో పోయి భవన నిర్మాణ కార్మికులు ఎండలకు వానలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం నిలబడదానికి ఏమీ లేకుండా పోయిందని రోడ్డు పక్కన దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సుమారు 40 సంవత్సరాల నుండి షాపూర్ నగర్ మెయిన్ రోడ్డు పక్కన అడ్డాను నిర్మించుకొని 5 వందల మంది కార్మికుల కు ఉపాధి కేంద్రం అయ్యిందని, ఉదయమే వచ్చి పని కోసం మేస్త్రీలు. సెంట్రింగ్ కార్మికులు, కంకర పని, మట్టి పని చేసేవాళ్లు పెద్ద సంఖ్యలో మహిళలు అడ్డా మీద ఉండి పనులకు వెళ్లడం జరుగుతుంది. అలాంటి అడ్డా ఈరోజు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే ఆలోచన చేసి షాపూర్ నగర్ భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ స్థలంలో అడ్డ నిర్మించి మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఐదు రూపాయల భోజనం సదుపాయం, కూర్చోవడానికి షెడ్లు నిర్మించి ఇవ్వాలని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో షాపూర్ నగర్ అడ్డా భవన నిర్మాణ కార్మికులు యేసు, చందర్, ఎల్లయ్య, రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు

## రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖల మంత్రి కొండా సురేఖ



వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (నినాదం న్యూస్) కల్లుగీత కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు అందిస్తున్నామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు.సోమవారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమం లో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తో కలిసి గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కులవృత్తులకు అన్ని విధాలా చేయూత అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. కల్లు గీత కార్మికుల ప్రాణాలకు ప్రజా ప్రభుత్వ అభయ హస్తం కాటమయ్య రక్షణ కవచమని ఆయన అన్నారు.కల్లు గీత కార్మికుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, ఇక నుంచి కార్మికుడు చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక కిట్లను తయారు చేసిందని, కాటమయ్య రక్షణ కవచం పేరిట 6 పరికరాలున్న కిట్‌ను సిద్ధం చేసిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రం లోని 10 వేల మంది గీత కార్మికులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నామని,వరంగల్ జిల్లాలో 55 లక్షల రూపాయల వ్యయంతో 550 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తున్నట్లు, అందులో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 116 లబ్ధిదారులకు సోమవారం భద్రత కిట్లను పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు.గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 25 వేల రూపాయలు, ప్రమాదం జరిగితే 15 వేల రూపాయలు పరిహారం,ప్రమాదానికి గురై మరణించిన గీత కార్మికులకు రూ 5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతకుముందు గీత కార్మికుడు ప్రయోగాత్మకం గా కాటమయ్యా భద్రత కిట్ ధరించి చెట్టు ఎక్కిన తీరును మంత్రి, కలెక్టర్ లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతాకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా ఆబ్కారీ అధికారి చంద్రశేఖర్, గౌడ సంఘం%శీ% నాయకులు నర్సయ్య, శ్రీనివాస్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఐపిఎస్ పాఠశాల విద్యార్థినీలు




**సుల్తానాబాద్,అక్టోబర్ 21 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ లోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠ శాల విద్యార్థినీలు ఎస్ శ్వేత శ్రీ, డి ప్రియదర్శిని రా ష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చై ర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ తె లిపారు.ఆదివారం 20వ తేదీన కరీంనగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సెలక్ష న్లో 18 సంవత్సరాల బాలికల విభాగంలో ఎస్ శ్వే త శ్రీ,ఎస్ జి ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వ ర్యంలో 14 సంవత్సరాల బాలికల విభాగంలో జ రిగిన ఫుట్బాల్ సెలక్షన్లో డి.ప్రియదర్శిని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థినిలను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కా వడం సంతోషంగా ఉందని, క్రీడలకు నిలయంగా ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఉంటుందని,చదువు తోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరు గుతుందని, క్రీడల వలన మంచి క్రమశిక్షణ ఏర్ప డుతుం దని, క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉం టుం దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉ పాధ్యా యులు,తల్లిదండ్రులు,వ్యాయామ ఉపా ధ్యా యులు,ఇక్బాల్,సత్యం,శివ,సతీష్ పాల్గొన్నా రు.

# మద్యం అమ్మితే చట్టరిత్య చర్యలు: సీఐ మన్మధకుమార్





**చౌటుప్పల్,అక్టోబరు21(నినాదం న్యూస్):** గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మితే చట్టరిత్య చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ మన్మధకుమార్ హెచ్చరించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆలోచనతో మునుగోడు నియోజకవర్గంలో పూర్తిగా బెల్ట్ షాపులను తొలగించాలని నిర్ణయం మేరకు స్వచ్ఛందంగా సోమవారం తాళ్లసింగారం గ్రామంలో మహిళలు స్థానిక పోలీసులు , నాయకులు సహకారంతో బెల్ట్ షాప్ యజమానులకు హెచ్చరించారు. ఈరోజు నుండి గ్రామంలో బెల్టుషాపు లోమద్యము అమ్మినచో చట్టారీత్య చర్యలు తీసుకోవాలని మహిళలు పోలీసులను కోరారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ బెల్టు షాపులను తొలగించాలని మహిళలు ముందుకు రావడం అభినందనీయమ న్నారు. అదేవిధంగా పలు అంశాలపై ప్రజలకు సీఐ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దొన కొండ కృష్ణ ,ఎస్సై లక్ష్మయ్య, మహిళా సంఘం అధ్యక్షులు బడిగే కవిత ,దొనకొండ మంజుల ,సుక్క సంగీత, సుజాత ,మందారి మార్కు ,డి.బాలయ్య ,నల్ల గణేష్ ,ఊదరి నరసింహ ,దొనకొండ కృష్ణ, దొనకొండ నరసింహ, మట్టపల్ల శ్రీశైలం, సుక్క నరసింహ , మారయ్య ,సుక్క కృష్ణ ,జనార్ధన్ ,అంజయ్య ,లక్ష్మయ్య ,ఓలమ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే నాగరాజు ని కలిసిన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (నినాదం న్యూస్):** వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఏనుమాముల మార్కెట్ యార్డులో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ని వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే నాగరాజు అభినందించారు.
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు అందరు సమన్వయంతో పని చేస్తూ ముందుకెళ్లాలని అన్నారు. విలువలతో కూడిన జర్నలిజంతో ప్రజల మన్ననలు పొందుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అర్హులైన జర్నలిస్టులకు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు.ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు కూడా అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, మునుకుంట్ల దేవేందర్, కార్యదర్శి బండారి విక్రమ్, కోశాధికారి పిట్టల భాస్కర్, ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి,ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు, కత్తి వేణు కుమార్, ఆభర్ల రాజ కొమురయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచండి

## బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే.. ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల పురోగతి పై సమీక్ష



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (నినాదం న్యూస్)** ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో గ్రీవెన్స్ అనంతరం వివిధ విభాగాల అధికారులతో కమిషనర్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతిపై టి పి ఎస్ ల వారీగా ఇప్పటివరకు పరిశీలన సమీక్షించారు.టి పి ఎస్ లు వారి పరిధి లోగల వార్డ్ ఆఫీసర్ల కు చెందిన రోజువారీ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన లక్ష్యాన్ని చేరుకోవాలని, ప్రతిరోజు ఒక్కో వార్డు ఆఫీసర్ ప్రతి రోజు 20 దరఖాస్తులను మొత్తంగా ఒక టిపిఎస్ రోజు 120 దరఖాస్తుల పరిశీలన లక్ష్యంగా పనిచేయాలని, వారికి కేటాయించిన వార్డు ఆఫీసర్ లతో సమన్వయం చేసుకుంటూ పరిశీలన లో వేగం పెంచాలని, టిపిఎస్ లకు అటెండెన్స్ మానిటరీ సిస్టం అమలు చేయాలని, ఇన్చార్జి సిటీ ప్లానర్ ను కమిషనర్ ఆదేశించారు.భువన్ అప్ ద్వారా సమాచార నమోదుపై ఇప్పటివరకు పూర్తి చేసిన సమాచారాన్ని రెవెన్యూ ఆఫీసర్ల (ఆర్ ఓ )వారిగా సమాచార నమోదు పై సమీక్షించిన కమిషనర్. ఆర్ ఓ లు, ఆర్ ఐ ల వారీగా సమీక్షించి భువన్ అప్ లో సమాచారం నమోదు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.ట్రేడ్ వసూళ్లపై సమీక్ష నిర్వహించిన కమిషనర్ సానిటరీ ఇన్స్పెక్టర్ ల వారీగా వారికి ఉన్న డిమాండ్ చేరుకున్న లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి దుకాణదారుకు డిమాండ్ నోటీసు అందించడం తో పాటు ఎస్ ఐ లు వారికి కేటాయించిన డివిజన్ లలో నూతనం గా ఏర్పాటు అయినా దుకాణాలను గుర్తించి డిమాండ్ నోటీసుకు అందించి వసూళ్లు జరుపేలా నిబద్ధత గా పనిచేయాలన్నారు.బల్దియా కు చెందిన చెత్త రవాణా వాహనాలకు మరమ్మతులు పూర్తి చేసి వినియోగం లోకి తేవాలని, పనిచేయని వీధి దీపాలకు వెంటనే మరమత్తులు చేపట్టి రాత్రి వేళల్లో అంధకారం లేకుండా చూడాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎస్ ఈ ప్రవీణ్, చంద్ర, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, హెచ్ ఓ రమేష్, డి ఎఫ్ ఓ శంకర్ లింగం,ఇన్చార్జి సి పి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ లు కృష్ణా రెడ్డి, ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, టి ఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నా మధుర స్మృతులు పుస్తకాన్ని మేయర్ కు అందజేసిన భారతి దేవి.



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (నినాదం న్యూస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని రాజీవ్ గాంధీ నగర్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ వ్యవస్థాపకురాలు,ఛైర్మెన్ చెన్నమనేని భారతీ దేవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె రాసిన బాచుపల్లి సాయిబాబా ఆలయం..నా మధుర స్మృతులు పుస్తకాన్ని మేయర్ కు బహుకరించారు.

# గురుకులాల పర్యవేక్షణ అధికారిగా కాటారం ప్రిన్సిపాల్ లాలు



**కాటారం అక్టోబర్ 21 నినాదం న్యూస్** తెలంగాణ గిరిజన సంక్షేమ కళాశాల బాలురు గురుకులాల పర్యవేక్షణ సమన్వయ అధికారి గా కాటారం ప్రిన్సిపల్ బి.లాలు గిరిజన గురుకులాల కార్యదర్శి ఆదేశాల మేరకు గురుకులాల పర్యవేక్షణ సౌలభ్యం కొరకు భూపాలపల్లి జిల్లా సమన్వయ అధికారి గా నియమించారు తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ కళాశాల బాలుర కాటారం బోధన బోధనేతర సిబ్బంది మరియు స్థానిక బాలికల కళాశాల బోధన బోధన సిబ్బంది ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బాలుర కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్ జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి బలరాములు వెంకటయ్య రజనీకాంత్, వేల్పుల సంపత్ కే రాజయ్య పి డి మహేందర్ పి ఈ టి మంతెన శ్రీనివాస్ కోచ్ వెంకట్ అధ్యాపక ఉపాధ్యాయ బోధన సిబ్బంది మరియు బోధ నేతర సిబ్బంది జక్కు వీరయ్య, గట్టు రవీందర్, అల్లం మల్లయ్య, పెండ్యాల సత్యనారాయణ, బీసుల శ్రీనివాస్ తదితరులు అలాగే బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. నాగలక్ష్మి వైస్ ప్రిన్సిపాల్ ఎం. సరిత, ప్రిన్సిపాల్ కె. కల్పన ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# బిజెపి నమో స్టాల్ ను ప్రారంభించిన లాలు నాయక్



చింతపల్లి, అక్టోబర్ 21(నినాదం న్యూస్) బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కేంద్రం ఏర్పాటు చేసిన నమో స్టాల్ ను ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కి మద్దతుగా భారతీయ జనతా పార్టీలో చేరాలనుకునే వారికి ప్రతి మండల కేంద్రంలో అందుబాటులో నమో స్టాల్ పేరుతో సభ్యత్వ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కేవలం మూడు రోజులు మాత్రమే వ్యవధి ఉన్నందున మండల బాధ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కుంభం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కనిగిరి గోవర్ధన్, బీజేవైఎం మండల అధ్యక్షులు కుందేళ్ళ శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శి గజ్జ అభినవ్ గౌడ్, బూతు అధ్యక్షులు మొర వెంకటరమణ, మొగిలమోని రవి, పాలకూర రాజు, గడ్డి మహేందర్, మేకల నరసింహ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌సిగా అవకాశం ఇస్తే ప్రతి సంవత్సరం జాబ్ కాలండర్స్ కృషి చేస్తా

**గ్రామ గ్రామాన అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన గ్రంథాలయాలను ఏర్పాటు చేపిస్తా**

**నిరుద్యోగుల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా నిరుద్యోగ భృతి,ఇప్పిస్తా**

**పట్టభద్రుల ఎంఎల్సి అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**



కరీంనగర్, అక్టోబర్ 21(నినాదం న్యూస్ ) పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలంలోని అన్ని గ్రామాలు , పెద్దకల్వల, పెద్దపల్లి పట్టణము పరిసర గ్రామాలు , సుల్తానాబాద్ పట్టణము తదితర ప్రాంతాల్లో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా శేఖర్ రావు మాట్లాడుతూ, కొంతమంది డిగ్రీ ఉండి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు గురించి సరైన అవగాహన లేక నాకు గతంలోనే ఓటు ఉంది. అది పని చేస్తుంది అని అనుకుంటున్నారు. గతంలో ఉన్న ఓటు కూడా ఇప్పుడు రద్దయి ఉంటుందనే విషయం, అది ఇప్పుడు ఓటు వెయ్యడానికి పనికి రాదనే సంగతి చాలా మందికి తెలియడం లేదని వివరించారు. అందరూ కొత్తగా మళ్లీ నమోదు చేసుకోవాలని తెలియజేశారు. పెద్దపల్లి జిల్లాలో 130 ప్రైవేట్ పాఠశాలలున్నాయి, ప్రతి గల్లీలో ఉన్నటువంటి పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయులకు కూడా ఓటర్ నమోదు యొక్క ఆవశ్యకతను తెలుసుకోవాలి. అదే విధంగా ఏ విధంగా ఓటర్ నమోదు చేసుకోవాలో కూడా తెలుసుకోవాలి ఓటు యొక్క ప్రాధాన్యతని గుర్తించాలని వివరించారు.

మీ అందరికి కూడా నా వాయిస్ ఏంటంటే నన్ను మీరందరూ ఓటు వేసి, ఆశీర్వదించి, ఎమ్మెల్సీ గా గెలిపించి పెద్దల సభకి పంపించినట్లయితే నిరుద్యోగుల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ సత్వర నియామకాలు, చేపడతానని హామీ ఇస్తున్నాను. జాబ్ కార్డు కానీ, టీజీప్స్సీ దగ్గర గొడవగాని ఇట్లాంటి అన్ని విషయాల పట్ల అవగాహన కలిగి ఉన్న వ్యక్తిగా వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. గ్రామ గ్రామాన అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన గ్రంథాల యాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. రిటైర్ అయ్యేవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావట్లేదు వాటి పైన కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతానని తెలియజేశారు. అంతేకాకుండా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి తో పాటు, ప్రతి సంవత్సరం జాబ్ కాలండర్స్ వచ్చే విధంగా, త్వరితగతిన ఉద్యోగ నియామకాలు జరిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోటి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తో పాటుపెద్దపల్లి జిల్లా అధ్యక్షుల కేశవరెడ్డి , జనరల్ సెక్రెటరీ బుచ్చిరెడ్డి , కోశాధికారి ఓదెలు ఏ .శ్రీనివాస్ అసోసియేట్ అధ్యక్షులు, పచ్చ నూరి సురేందర్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కరీంనగర్, సంజీవ్ కుమార్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు, ఆర్. వి రమణ రావు రాష్ట్ర సలహాదారులు, శ్రీధర్, పెద్దపల్లి మండలాధ్యక్షులు, రవి సుల్తానాబాద్ మండలాధ్యక్షులు, వెంకటేశ్వర్లు కరస్పాండెంట్, అనేకమంది రెస్పాండెంట్ మిత్రుడు వందలాది మంది ఉపాధ్యాయులు, వేలాదిమంది విద్యార్థులు, పెద్దపల్లి జిల్లా ట్రస్మా బాధ్యులు, మీడియా ప్రతినిధులు, పుర ప్రముఖులు, పట్టభద్రులు స్థానికులు వేలాది మంది పాల్గొన్నారు.

# సరదాగా ఈతకు వెళ్లిన బాలుడు అనంత లోకాలకు..



**తుంగతుర్తి,అక్టోబర్ 21(నినాదం న్యూస్):** ఆదివారం సెలవు రోజు కావడంతో సరదాగా ఈతకు వెళ్లినా బాలుడు అనంతలోకాలకు వెళ్లిన దురదృష్టకర సంఘటన నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట బిక్కేరు వాగులో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వర్ధమను కోట గ్రామానికి చెందిన ఖమ్మం పాటి నాగరాజు-ఉపేంద్ర దంపతులకు ముగ్గురు కుమారులు. వారిలో పెద్దవాడైన మనీశ్వర్ (11) ఆదివారం సెలవు రోజు కావడంతో స్నేహితులతో కలిసి దాదాపు మూడున్నర గంటల సమయంలో బిక్కేరు వాగులోకి ఈతకు వెళ్లి ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు జెసిబిల ద్వారా తీసి ఉన్న గుంటలో పడి గల్లంతయ్యాడు. సమాచారం తెలుసుకున్నారు తల్లిదండ్రులు స్థానికుల పోలీసుల సహకారంతో రాత్రి 8 గంటల వరకు గాలించినప్పటికీ బాలుడి ఆచూకీలభ్యం కాలేదు. తిరిగి సోమవారం ఉదయం గాలింపు చర్యలు చేపట్టగా చెక్ డ్యాం కింద శవమై తెలినట్టు స్థానికులు గుర్తించా రు. దీంతో బాలుడి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాలుడి తల్లిదండ్రుల రోదనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి. మృతుడి తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి హాస్పిటల్ కి తరలించినట్లు ఎస్సై ఐలయ్య తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



**వెల్గటూర్,అక్టోబర్21(నినాదం న్యూస్)** :మండలంలోని మొక్కట్రావ్ పేట్ గ్రామంలో అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొక్కట్రావ్ పేట్ గ్రామానికి చెందిన మ్యాకల రాజయ్య(38)అనే యువకుడు కుటుంబ కలహాలతో మద్యానికి బానిసై తరుచుగా ఇంట్లో వాళ్ళతో గొడవ పడుతూ ఉండేవాడు. సోమవారం ఉదయం ఇంట్లో అనుమానాస్పదంగా మృతి చెందాడని మృతిని సోదరుడు మహేష్ తెలపడంతో అతని పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అనధికారిక సమాచారం మేరకు.. మృతిడి కి దగ్గరి బంధువులే కొన్ని రోజుల క్రితం చితకబాది ఇంట్లో వదిలివేయడంతోనే దెబ్బలకు తాళలేక మృతి చెందాడని గ్రామంలో జోరుగా చర్చించుకుంటున్నారు. అన్ని కోణాల్లో కూడా పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు

ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీకి వ్యతిరేకంగా, పాలక వర్గాల దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ, గిరిజన హక్కుల కోసం 'జల్-జంగిల్-జమీన్' నినాదంతో మడమ తిప్పని పోరాటాలు చేసి, ప్రాణాలర్పించిన పోరాట యోధుడు కొమురం భీం.

గిరిజన గోండు తెగకు చెందిన కొమురం చిన్నూమ్, సోంబాయి దంపతులకు 1901 అక్టోబర్ 22న అవిభక్త ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో జన్మించి, ఆసిఫాబాద్ పరిసర ప్రాంతాలు, జోడేఘాట్ గుట్టలు కేంద్రంగా నిజాం నవాబు పై గెరిల్లా పోరాటాన్ని కొనసాగించి, కుర్దు పటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో, అర్ధరాత్రి కొమరం స్థావరాలను సైన్యం చుట్టుముట్టగా జోడేఘాట్ అడవుల్లో 1940, అక్టోబర్ 27 న, అంటే ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీయుజ శుద్ధ పౌర్ణమి రోజున వీరమరణం పొందాడు భీం.

కొమురం భీం స్ఫూర్తితో...దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సాముండా, సంతాల్‌లు,తిరుగుబాటు చేశారు. జల్, జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అన్నిరకాల దోపిడీ, పీడనలను ఎదిరించారు. అనేకసార్లు ఓటమి చెందినా తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితులలో, తమ అస్తిత్వం కోసం



అలుపెరుగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తూనే ఉన్నారు. జీవన పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కల మైన సహజ వనరులతో కళకళలాడు తుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు. ఆయా దేశాలలో కనీసపు చట్టాలు, హక్కులు కూడా లేవు.

నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు, బొట్టూ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటు, తరతరాలుగా భావి తరాలకు అందిస్తున్నారు. యేడాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది.

ఆదివాసీలు ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, మిజోరం,



అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. మన దేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించ బడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. 1874లోనే ప్రత్యేక షెడ్యూల్డ్ జిల్లాల చట్టం చేయబడింది. 1917లో ఆదివాసీ తెగల నివాస ప్రాంతాలలో ఉమ్మడి భూమి హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తూ 2006లో చట్టం చేయబడింది. చట్టం ప్రకారం అటవీ భూమిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికీ 10 ఎకరాల వరకూ పట్టా ఇవ్వవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయపు భూముల నుంచి, అటవీ ప్రాంతం నుంచి నెట్టివేయ బడుతున్నారు. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 1/70 చట్టం అమలులో ఉన్నది. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎట్టి హక్కూ లేదు. ఉభయ తెలుగు రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించు కున్నారు. ఆదివాసీ తెగల వాయిద్య పరికరాలు, వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించి పోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారి పోయాయి. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచు కోని గిరిపల్లెలు నేటి ఉన్నాయి. విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తాండాల్లో నేటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్డు, తాగటానికి నీటి సౌకర్యం కూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికి పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసా చట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి. తెలంగాణలో కేసిఆర్ ప్రభుత్వం వీరి స్వయం పరిపాలనే లక్ష్యంగా ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేసి ప్రత్యేక నిధులు కేటాయించింది కూడా. పోడు భూముల విషయంలోనూ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నది. అలా గిరిజన అభివృద్ధికి ఇతోధిక సంక్షేమ కార్యక్రమాల అమలు అనివార్యం. అత్యవసరం.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

**9440595494**